




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 172 బుధవారం 25-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


### ఎన్నికల్లో గెలిచే దమ్ము లేకే

## ఫోన్ ట్యాపింగ్..

**బీఆర్ఎస్‌పై ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్**



5 లో..

హైదరాబాద్ జూన్ 24

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ నేతలు ఈటల రాజేందర్, ప్రేమేందర్ రెడ్డి వాంగ్మూలాలను ఇవాళ(మంగళవారం) సిట్ అధికారులు నమోదు చేశారు. 2023 నవంబర్ ఎన్నికల సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీరిద్దరి ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. ఇప్పటి వరకు 4వేల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు సిట్ అధికారులు కనుక్కున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈటల స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి బాధితుడిని తనేనంటూ ఈటల ఆరోపించారు. తన కుటుంబ సభ్యులు, డ్రైవర్లు, గన్‌మెన్‌లు ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికతో పాటు అంతకుముందు, తర్వాత కూడా ఫోన్ ట్యాపింగ్‌కి గురైనట్లు సిట్ గుర్తించింది.

# పదేళ్లు అధికారం కాంగ్రెస్‌దే

## ఇప్పుడు పార్టీలో పనిచేసే వారికి వచ్చే టర్మ్‌లో ప్రభుత్వ పదవులు

**పెరిగే సీట్లతో మరిన్ని అవకాశాలు.. 18 నెలల పాలన స్వర్ణయుగం**

**టీపీసీసీ నూతన కార్యవర్గానికి రేవంత్ దిశానిర్దేశం**

**హైదరాబాద్, జూన్ 24 :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 2033 వరకూ అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం పార్టీ పదవుల్లో పని చేస్తున్న వారికి 2029లో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పకుండా అవకాశాలు వస్తాయని చెప్పారు. పార్టీ కోసం పని చేసేవారిని రానున్న పదేళ్లూ కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ప్రకటించారు. గడిచిన 18 నెలల కాంగ్రెస్ పాలనను ముఖ్యమంత్రి స్వర్ణయుగంగా(గోల్డెన్ పిరియడ్) అభివర్ణించారు. ఈ 18 నెలల పాలనలో ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు చెప్పాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపైన చర్చకు సవాల్ విసరాలంటూ సూచన చేశారు. టీపీసీసీ నూతన కార్యవర్గం మంగళవారం గాంధీభవన్‌లో భేటీ అయింది. టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, కార్యవర్గ సభ్యులు, డీసీసీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్‌లో కార్యకర్త స్థాయి నుంచి అనేక




మంది ముఖ్యమంత్రులు, మంత్రులు, పీసీసీ చీఫ్‌ల స్థాయికి ఎదిగారని ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీలో బాధ్యతలు నిర్వర్తించిన వారికి పదవులు వచ్చి తీరుతాయని చెప్పారు. టీపీసీసీలో కార్యనిర్వాహక అధ్యక్షుడిగా 2018లో బాధ్యతలు తీసుకున్న తాను.. ఎంపీగా, పీసీసీ అధ్యక్షుడిగా, తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా ఎదిగానంటే అది పార్టీలో తాను నిర్వహించిన బాధ్యతలకు ప్రతిఫలమేనన్నారు. తాను పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడు.. కొంతమంది పార్టీ నేతలు వివిధ అనుబంధ సంస్థల బాధ్యతలు స్వీకరించడానికి ఇష్టపడలేదని రేవంత్ గుర్తు చేసుకున్నారు.

అప్పుడు ముందుకు వచ్చి బాధ్యతలు తీసుకున్న వారిలో 65 మందికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు.. తదితర పదవుల్లో అవకాశాలు ఇచ్చామని ప్రస్తావించారు. కొత్తగా ఎంపికైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులు పార్టీ నిర్మాణంలో బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మండల, జిల్లా కమిటీల ఏర్పాటులో, సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లడంలో భాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. “పదవులతో ఇక రాజకీయ జీవితం నల్లేరుపై నడకని ఎవరూ అనుకోవద్దు. మీ నియామకం మూడేళ్లకు.. ప్రభుత్వం ఇంకా ఉండేది నాలుగేళ్లు. సరిగా పని చేయని వారిని ఎన్నికల ముందు ఆయా పదవుల నుంచి పీసీసీ అధ్యక్షుడు తప్పిస్తారని సంపూర్ణంగా విశ్వసిస్తున్న” అన్నారు. స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకున్న వారే రేపు నాయకులుగా ఎదుగుతారని రేవంత్ ఉద్బోధించారు. అప్పుడే పార్టీ బలోపేతమై రెండోసారి అధికారంలోకి వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 1994 నుంచి 2004 వరకు టీడీపీ అధికారంలో ఉంటే.. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. 2014 నుంచి 2023 వరకూ బీఆర్ఎస్ అధికారంలో ఉందన్నారు.

# అధికారులకు అవినీతి గడ్డి..

## తినే అలవాటు నేర్పిందే కేసీఆర్



- గత ప్రభుత్వ అవినీతి కి అలవాటు పడ్డ అధికారులను కట్టడి చేయడానికే ఏసీబీ దాడుల సారాంశం.
- అధికారులకు విల్లాలు, ఫామ్హౌజులు, వ్యవసాయ భూములు, బినామీగా ఓటల్స్, కమర్షియల్ హౌసులు దేశంలో రాష్ట్రంలో ఎక్కడ ఎప్పుడు లేని అవినీతి కల్చర్ రూపు మాపడానికి కసరత్తు చేస్తున్న ఏసీబీ దాడులు

“ ఇటీవల కాలంలో రెవెన్యూ అధికారులు, రిజిస్ట్రేషన్ అధికారులు, పోలీస్ అధికారులు ఎస్ఐలు సీఐలు అవినీతి గడ్డికరుస్తూ అడ్డంగా దొరుకుతున్నారు. గత ప్రభుత్వంలో లేని ఏసీబీ దాడులు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్నాయి. ఇప్పుడు దొరుకుతున్న అధికారులంతా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సంబంధికులు బంధువులు కాదు అదే విదంగా శత్రువులు కాదు గత ప్రభుత్వ హయాంలో బి ఆర్ ఎస్ తరపున పనిచేస్తూ దానికి అధికారాన్ని ఎల్లవేళలా స్థిర పరుచుకుంటూ దోచుకోవడానికి అవినీతి అలవాటు పడిన అధికారులు అలవాటులో పొరపాటు చేస్తున్నవారు, అవినీతి గడ్డి తినడానికి అలవాటు పడ్డ నాయా డబ్బు పిచ్చి వ్యామోహంలో పడి ప్రభుత్వానికి అడ్డదారిలో సహకరించిన వారు చదివిన




చదువుల్లో నైతికత లేకనో, లేక డబ్బు అవసరం, దాని ప్రాముఖ్యతకు అతిగా రుచి పెంచుకున్నారో తెలియదు కానీ, వీళ్లు దోచుకున్నది కాక గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల బినామీలుగా హొటళ్ల వ్యాపారంలో కొనసాగిన నిజాలు ఏసీబీ దాడుల్లో బయటకు వస్తున్నాయి పోలీసు, రెవెన్యూ రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, శాఖలను గత ప్రభుత్వం ఈ శాఖలను ఏటీఎంలుగా ఉపయోగించుకుని తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడమే కాకుండా అప్పుల పాలు చేశారని మీడియా మీడియా కోడై కోస్తోంది, ఇప్పుడు జరుగుతున్న ఏసీబీ దాడులన్నీ దారి తప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టి అధికారులకు గురుతర బాధ్యతను గుర్తు చేయడం లో బాగంగానే ప్రస్తుత ప్రభుత్వం పనిగా పెట్టుకున్నట్లు అభిప్రాయాలు, విమర్శల తీరు ఉన్నట్లు తెలుస్తోంది..

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం

**జూలై 17న చేపట్టే రైల్ రోకోకు మద్దతివ్వండి**

**సీపీఎం, న్యూడెమోక్రసీ నేతలను కలిసిన ఎమ్మెల్సీ కవిత**

**చిక్కడపల్లి/రాంనగర్, జూన్ 24:**



బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం జూలై 17న నిర్వహించే రైల్ రోకో కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని సీపీఎం, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేతలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత కోరారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని ఎంబీ భవన్‌లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని, విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో న్యూడెమోక్రసీ నేతలు సాధినేని వెంకటేశ్వరరావు, జె.వి.చలపతిరావు, కె.గోవర్ధన్‌లను ఆమె కలిశారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ.. కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు రెండేళ్లుగా ఉద్యమిస్తున్నామన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదించాలంటూ కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవడం లేదని విమర్శించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలంటే ఉద్యమబాటనే మార్గం అని పేర్కొన్నారు. తమ ఉద్యమానికి మద్దతివ్వాలంటూ భావసారూప్యత కలిగిన శక్తులన్నింటినీ కలుస్తున్నామని వెల్లడించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేస్తున్న ఉద్యమానికి సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. న్యూడెమోక్రసీ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పై కవిత చేస్తున్న ఉద్యమాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

# ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికే ఆదర్శం

### రాయపర్తి మండల కేంద్రంలో సీఎం,ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి చిత్ర పటాలకు పాలభిషేకం



**తొలి సమయం రాయపర్తి జూన్ 24**

రాయపర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో.అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం, వానకాలం పంట పెట్టుబడి సహాయం కింద అందించిన రైతు భరోసా అందించిన శుభ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, సంబరాలు చేసుకున్న కార్యక్రమం తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ ఆధ్వర్యంలో జరిగింది.బిఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వల్లపు కుమార్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్ మరియు మండల పార్టీ ముఖ్య నాయకులు,రైతులు,రైతు సంఘాలు,స్థానిక ప్రజలు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపీ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రైతుల ఆశయాలు నెరవేరుతాయి అని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.బి ఈ సందర్భంగా బ్లాక్ అధ్యక్షుడు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే రైతుల ఆశయాలు నెరవేరుతాయని,ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఏకకాలంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకంగా రెండు లక్షల రుణమాఫీ చేసినా ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో రైతుల ఆశయాలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తుందనీ బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్ అన్నారు,ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది అని సన్న బియ్యం, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు దేశానికి ఆదర్శమని, రానున్న రోజులలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుతుందని అన్నారు.

# "డ్రగ్స్‌కు నో చెప్పండి సమాజాన్ని కాపాడండి"

### టూ టౌన్ సీఐ ప్రతాప్ -పాలిటెక్నిక్ కళాశాల లో టూ టౌన్ పోలీసుల అవగాహన కార్యక్రమం

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 24**

మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజం కలిసి రావాలని "ఇది ఒక వ్యక్తిని చంపడమే కాదు, సమాజంలోని అన్ని రకాల సమస్యలకు దారితీస్తుంది. డ్రగ్కు నో చెప్పడంలో యువత అప్రమత్తంగా ఉండాలి మరియు బాధ్యతగా ఉండాలి" అని టూ టౌన్ సీఐ ప్రతాప్ అన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు టూ టౌన్ సీఐ ప్రతాప్ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టూ టౌన్ సీఐ ప్రతాప్ మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు. భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ తీసుకుని వాహనాలు నడిపితే రోడ్డు ప్ర మాదాలు సంభవిస్తాయన్నారు. సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలుపాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర




ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది మరియు టూ టౌన్ పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఎన్ని ఉన్నాయో తెలుసా



**తొలి సమయం వరంగల్ జూన్ 24**

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 16 మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. అందులో బాలికలకు ఎనిమిది, బాలురకు ఎనిమిది గురుకుల పాఠశాలలు కళాశాలలు పనిచేస్తున్నాయి. వరంగల్ జిల్లాలో వరంగల్ రంగసాయిపేట జక్కలొద్దలో బాలురు ఐదవ తరగతి నుంచి ఇంటర్ వరకు ( ఎంపీసీ బైపీసీ ), వరంగల్ శంభునిపేట దూప గుంట రోడ్డులో మై మాస్టర్ స్కూల్ క్యాంపస్, ఐదవ తరగతి నుంచి ఇంటర్ వరకు బాలికలకు మాత్రమే ప్రవేశం కలదు ఇంటర్ గ్రూపు లు( ఎం ఇ సి, సీఈసీ )హనుమకొండ కేయూ క్రాస్ రోడ్డులో బాలికల కోసం 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ( ఎంపీసీ బైపీసీ గ్రూపులు )నర్సంపేట లో బాలికల కోసం 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ( ఎంపీసీ బైపీసీ గ్రూపులు ), వర్ధన్నపేట టౌన్ లో బాలుర కోసం 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ( సి ఈ సి, హెచ్ ఈ సి ) గ్రూపులు, హనుమకొండ జిల్లాలో ములుగు రోడ్డు పెద్దమ్మగడ్డ వద్ద బాలుర కోసం 5వ తరగతి నుంచి ఇంటర్ ఒకేషనల్ గ్రూపులు కలవు, హనుమకొండ హంటర్ రోడ్ లో బాలికల కోసం 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ( ఎంపీసీ బైపీసీ గ్రూపులు), కాజీపేట కడిపికొండ వద్ద బాలుర కోసం ఐదవ తరగతి నుంచి ఇంటర్ వరకు ( ఎంపీసీ బైపీసీ గ్రూపులు ), పరకాల రోడ్డులో ఓగులాపూర్ సైలాని బాబా దర్గా వద్ద బాలుర కోసం 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ( సి ఈ సి, హెచ్ ఈ సి గ్రూపులు ), జనగామ జిల్లాలో జనగామ పట్టణం శామీర్పేట రోడ్డులో బాలుర కోసం ఐదవ తరగతి నుంచి ఇంటర్ వరకు ( ఎంపీసీ బైపీసీ గ్రూపులు ), స్టేషన్ ఘన్పూర్ జఫర్గడ్ రోడ్డులో బాలికల కోసం ఐదవ తరగతి నుంచి ఇంటర్ వరకు( బైపీసీ ఎంపీసీ ), మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్ పట్టణం లో బాలుర కోసం జిల్లా కలెక్టరేట్ సమీపంలో ఐదవ తరగతి నుంచి ఇంటర్ వరకు ( బైపీసీ ఎంపీసీ గ్రూపులు ), తొర్రూరు పట్టణంలో బస్టాండ్ సమీపంలో బాలికల కోసం 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ( బైపీసీ ఎంపీసీ గ్రూపులు ), డోర్నకల్ పట్టణంలో బాలికల కోసం 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ( ఒకేషనల్ గ్రూపులు ), భూపాలపల్లి జిల్లాలో భూపాల్ పల్లి పట్టణంలో బాలుర కోసం 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ( ఎంపీసీ బైపీసీ గ్రూపులు ) పనిచేస్తున్నాయి.ములుగు జిల్లాలో ములుగు పట్టణానికి సమీపంలో బాలికల కోసం 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ( ఎంపీసీ బైపీసీ గ్రూపులు )ఈ అవకాశాన్ని మైనార్టీ విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

# ఈనెల 26వ తేదీ నాటికి పీవీ విజ్ఞాన కేంద్రం పనులను పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**తొలి సమయం వరంగల్ జూన్ 24**

హనుమకొండ పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తూ ఈనెల 26వ తేదీ సాయంత్రం నాటికి పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారుహనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పీవీ విజ్ఞాన కేంద్రంలో తుది దశకు చేరుకున్న మ్యూజియం,అంపి థియేటర్, ఆర్ట్ గ్యాలరీ, ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను పర్యాటక, డిఆర్డిఏ, ఇతర శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో మిగిలిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రాంగణంలో మొక్కలను నాటాలని, గ్రీనరీని సిద్ధం చేయాలన్నారు. అనంతరం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు కలెక్టర్ సమాధానమిచ్చారు. జిల్లాలో సరిపోను ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎరువులకు ఎలాంటి కొరత, ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. జిల్లా లో 17వేల మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు ఉన్నాయన్నారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా సాగు తున్నందున లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఇంటి నిర్మాణ సామగ్రికి కావలసిన ఇసుక, కంకర, తదితర వనరులకు నిర్ణయించిన ధర ప్రకారం సరఫరా చేయాలని ఇప్పటికే సమావేశం నిర్వహి ంచి తెలియజేసినట్లు పేర్కొన్నారు. తహసిల్దార్ ల ద్వారా లబ్ధిదారులకు ఇసుక కూపన్లను అందిస్తున్నామని, ఇసుక తీసుకునే లబ్ధిదారులు నలుగురైదుగురు ఒకేసారి తెచ్చుకున్నట్లయితే తక్కువ ఖర్చులో



వస్తుం దన్నారు. విజ్ఞాన కేంద్రం ఆవరణలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, స్థానికులతో కలిసి మొక్కను నాటారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, పర్యాటక శాఖ అధికారులు ధనరాజ్, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# డెంగ్యూ కేసు కంటబడడంతో అప్రమత్తం చేసిన సబ్ యూనిట్ ఆఫీసర్



**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 25:**

జిల్లా కేంద్రంలోని గుమ్మడూరు లో డెంగ్యూ కేసు నమోదు జరిగింది. వెంటనే సబ్ యూనిట్ ఆఫీసర్ ఒడ్డెబోయిన శ్రీనివాస్ గుమ్మడూరు లో ఇంటింటా అప్రమత్తం చేశారు. మెడికల్ క్యాంపు నిర్వహించారు. తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. పైరిత్రం స్ప్రే 70 ఇండ్లకు చేపించారు. 33 మందికి పరీక్షించి రక్తం నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించారు ఇంటి చుట్టూ నీరు నిలువకుండా జాగ్రత్త పడాలని సూచన చేశారు, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలిఅన్నారు అలాగే ఆహార పదార్థాల మీద ఈగలు పాలకొండ చూడాలని డాక్టర్ సుధీర్ రెడ్డి కూడా సలహాలు ఇచ్చారు, మెడికల్ క్యాంపును ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్మయి సభ్యుని శ్రీనివాస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రూప శ్రీనివాస్ హెల్త్ అసిస్టెంట్ పాక రాజేందర్ ఏఎన్ఎం విజయ్ కుమార్ ఆశాలు మరియు సిబ్బంది తదితరులు ప్రజలు .మాజీ కౌన్సిలర్ చెన్నై శోభ కూడా పాల్గొన్నారు

# నల్ల శ్రీరామ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం కొడకండ్ల జూన్ 24**

కొడకండ్ల మండల ఏఎంసీ చైర్మన్ నల్ల ఆండాళ్ తల్లి మరియు దేవురుప్పల మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ అత్త ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషాదకర ఘటనపై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసేందుకు పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు సోమవారం హైదరాబాదులోని రామ్‌నగర్ ప్రాంతంలో ఉన్న వారి నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను మానసికంగా ఆదుకుంటూ, వారి బాధలో భాగస్వాములయ్యారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు..

# ములుకనూరు ఎరువుల గోదాంను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్



**తొలి సమయం వరంగల్ జూన్ 24**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదాం ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు. గోదాంలోని ఎరువుల బస్తాలు, యూరియా బస్తాలు, ఇతర ఎరువులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలు అని అడిగి తెలుసుకున్నారు. ఎరువులకు సంబంధించిన క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసిన కలెక్టర్ ఇప్పటివరకు ఈ సీజన్లో ఎంత ఎరువులు అమ్ముడయ్యాయని, ఇంకా ఎంత మొత్తం స్టాక్ ఉందని, నిర్వహణ చేస్తున్న తీరు, గత సంవత్సరంలో ఎరువుల క్రయవిక్రయాలు, ఈ గోదాం నుండి ఎరువులను ఎక్కడెక్కడికి తీసుకెళ్తారని వివరాలను వ్యవసాయ అధికారులతో పాటు గోదాం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సీజన్ లో ఎరువుల విక్రయాలు సాఫీగా నిర్వహించాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు**

**ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు**

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**



**తొలి సమయం వరంగల్ జూన్ 24**

ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారువన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇర్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు.ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గోన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధి, కూడా, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇతర శాఖల సమన్వయంతోజిల్లాలో 23 లక్షలు ప్లాంటేషన్ లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది. రాష్ట్ర మంత్రులు, జిల్లా పర్యటన సందర్భంగా ప్లాంటేషన్కు స్థలాలను గుర్తించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.వానాకాలం సీజన్ లో ఎరువుల డిమాండ్ కు అనుగుణంగా గతంలో ఐదు వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేయగా, ఈ సీజన్ కు సంబంధించి 6 వేల వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉందన్నారు, ఆయిల్ ఫామ్ నాలుగు వేల ఎకరాలు, 13 వందల ఎకరాలను ప్లాంటేషన్ ఏర్పరచడం జరిగింది.ఈ సమావేశంలో జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ భాజపై, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ వ్యసనం

**తొలి సమయం వరంగల్ జూన్ 24**



మాదక ద్రవ్యాల రవాణా అడ్డుకట్టుకు సమిష్టి కృషి అవసరం.సరదాగా అలవాటు పడి మత్తు పదార్థాలకు బానిసలు కావదు.మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులకు అవగాహన.జిల్లా రెవిన్యూ అధికారి వై వి గణేష్మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత భవిత నిర్వీర్యం అవుతందని జిల్లా రెవిన్యూ అధికారి వైవి గణేష్ అన్నారు.మిషన్ పరివర్తన నషా ముక్త్ భారత్ అభియాన్ వారాంతపు కార్యక్రమాల్లో (20-26 జూన్) భాగంగా మంగళవారం రోజున మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై మహిళలు పిల్లలు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్వో గణేష్ మాట్లాడుతూ నేడు మాదకద్రవ్యాలు చాక్లెట్ బిస్కట్ రూపంలో పాఠశాల కళాశాల సమీపంలోని షాపుల్లో అమ్ముతున్నట్లు అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని, వీటిపట్ల తల్లి తండ్రులు ఉాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులను అప్రమత్తం చేయాలని అన్నారు.దేశ సంపదగా భావించే యువత పార్టీల పేరుతో సరదాగా మత్తు పదార్థాలను సేవించి వాటికి బానిసలై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, యువశక్తి ముందు ఏది సాటిరాదని యువత తలచుకుంటే ఉన్నత స్థానాల్లో ఉంటారని, కన్న తల్లి తండ్రుల కలలను సాకారం చేయాలంటే ఉన్నత విద్యతో పాటు ఉన్నత ఆశయాలతో బ్రతకాలని అన్నారు. అశాశ్విత ఆనందాలకు అలవాటు కన్నతల్లి తండ్రులకు శోకం మిగిల్చవద్దని సూచించారు.హనుమకొండ ఎసిపి నరసింహా రావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణాపై పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉన్నదని, మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీస్ శాఖకు తెలియచేయాలని టాస్క్ ఫోర్స్, నార్కోటిక్ విభాగం చర్యలు తీసుకుంటారని అన్నారు.టీజినాబ్ ఎసిపి సైదులు మాట్లాడుతూ విలువైన జీవితాన్ని మాదక ద్రవ్యాల దుర్వినియోగం నాశనం చేసుకోవద్దని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియచేసారు.సైకియాట్రిస్ట్ డాక్టర్ కె ప్రహసిత్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లా యాక్షన్ ప్లాన్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సుల నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులను ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ మహిళా శిశు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖాధ్వర్యంలో నిర్వహించి ప్రతి కార్యక్రమంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.కేర్ అండ్ క్యూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య రవి కుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు దుర్వినియోగం, అక్రమ రవాణాపై నిరంతరం అవగాహన కల్పించాలని సమస్య ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ లక్ష్య సాధన దిశగా విద్యార్థులు కృషి చేసి కన్నవారి కలలను నెరవేర్చాలని అన్నారు.కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ అరుణ కుమారి, ఇన్చార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్,ఎఫ్ఆర్వో రవి కృష్ణ, సఖి అడ్మిన్ పీ హైమావతి, జిల్లా మహిళా శక్తి కో ఆర్డినేటర్ డి కళ్యాణి, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది స్వర్ణ , రజిత, తేజశ్విని, మానస, తదితరులు పాల్గొన్నారు, కాగా కార్యక్రమం అనంతరం మాదక ద్రవ్యాలు దుర్వినియోగంపై నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది

## రైతుకు భరోసా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, రైతులు



**తొలి సమయం వరంగల్ జూన్ 24**

హనుమకొండ: రాష్ట్రంలోని రైతులకు వానాకాలం పంటల సాగుకు పెట్టుబడి సాయాన్ని అందజేసిన సందర్భంగా హైదరాబాద్ నుండి రైతన్నకు భరోసా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు రాష్ట్రంలోని రైతు వేదికల నుండి పాల్గొన్న రైతులను ఉద్దేశించి మంగళవారం సాయంత్రం మాట్లాడారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని రైతు వేదిక నుండి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి నిర్వహించిన రైతన్నకు భరోసా కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి చేసిన ప్రసంగాలను ములుకనూరు రైతు వేదిక నుండి రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ వీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ములుకనూర్ సహకార సొసైటీ అధ్యక్షుడు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ జీడిపల్లి దత్తు రెడ్డి మృతి పట్ల వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య సంతాపం

**తొలి సమయం వరంగల్ జూన్ 24**



సీనియర్ జర్నలిస్ట్, వరంగల్ జిల్లా ఈనాడు స్టాఫ్ రిపోర్టర్ దత్తు రెడ్డి హఠాన్మరణం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.దత్తు రెడ్డి హఠాన్మరణం అత్యంత బాధాకరమని అన్నారు. హైదరాబాద్, నల్గొండ, వరంగల్ స్టాఫ్ రిపోర్టర్ గా అనేక కథనాలు రాసి, మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న దత్తు రెడ్డి మరణం చాలా బాధకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం పట్ల ఎంపీ డా. కడియం కావ్య తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు

**అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ మరియు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**



**తొలి సమయం వరంగల్ జూన్ 24**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వానాకాలం పంటల సాగు కోసం రైతుభరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 'రైతు పండుగ' పేరుతో సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ మరియు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆదేశాల మేరకు రైతు భరోసా సంబరాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు హాజరై ముఖ్య మంత్రి చిత్ర పటానికి పాలాభి శేఖం చేశారు.అనంతరం గోపాల నవీన్ రాజు మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని, ఇప్పటి వరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు.ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీపడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని కూడా ఇలాగే 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని చెప్పారు. గత ప్రభుత్వం ఎకరానికి 5 వేలు చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6 వేల చొప్పున సంవత్సరానికి 12 వేలు చొప్పున రైతులకు అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ రిపోర్టర్ దత్తు రెడ్డి ఆకాల మరణంతో టి యు డబ్ల్యు జే హెచ్ 143 ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో సంతాపం తెలిపారు

**తొలి సమయం వరంగల్ జూన్ 24**




ఈనాడు బ్యూరో చీఫ్ దత్తు రెడ్డి వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో అకాల మరణంతో టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో సంతాపం తెలియజేస్తూ నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే హెచ్143 హనుమకొండ జిల్లా కార్యదర్శి అర్షం రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు గోకారపు శ్యాం కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు సంపేట సుధాకర్ కార్యదర్శి గొట్టే వెంకన్న, యూనియన్ నాయకులు ఆదర్శ్ మెండు రవీందర్ సాల్మన్ రంజిత్, పాత్రికేయులు రజాక్, ప్రసాద్, చిన్న అమర్, కిషోర్, కుడుతల రమేష్, దాసరి శ్రీనివాసులు, గోపగాని రమేష్, సంపేట వెంకటేశ్వర్లు, గోరింటల శ్యామ్ తదితరులు నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ యాజమాన్యం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ పక్షాన వారి కుటుంబానికి తోడుగా ఉంటారని ఆకాంక్షిస్తూ.

# ప్రియుడితో కలిసి కన్నతల్లిని హత్య చేసిన 10వ తరగతి చదువుతున్న కూతురు

## మేడ్చల్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం

**తొలి సమయం వరంగల్ జూన్ 24**



NLB నగర్లో నివాసముండే తల్లి అంజలి(39)ని తన ప్రియుడితో కలిసి గొంతు పిసికి, తలపై రాడ్ లతో కొట్టి హత్య చేసిన కూతురు(16) ప్రేమ వ్యవహారంలో కూతుర్ని మందలించిందన్న కోపంతో తన ప్రియుడు పగిల్ల శివ(19), అతని తమ్ముడు పగిల్ల యశ్వంత్(18)తో కలిసి హత్య చేసిన కన్న కూతురు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న జీడిమెట్ల పోలీసులుజీడిమెట్ల మహిళ హత్య కేసులో సంచలన విషయాలు మృతురాలు చాకలి ఐలమ్మ మునిమనవరాలు 8 నెలల క్రితమే నల్గొండకు చెందిన శివ అనే యువకుడితో బాలికకు పరిచయం పదో తరగతికే ప్రేమ ఏంటని మందలించిన తల్లి అంజలివారం క్రితం శివతో వెళ్లిపోయిన బాలిక మూడు రోజుల క్రితమే ఇంటికి తిరిగి వచ్చిన బాలిక తల్లి అడ్డు తొలగించుకునేందుకు ప్రియుడితో కలిసి హత్యకు స్కెచ్‌నిన్న సాయంత్రం నల్గొండ నుంచి వచ్చిన ప్రియుడు శివ ఇంట్లో అంజలి పూజ చేస్తుండగా వెనుక నుంచి దాడి చేసి బెడ్‌షీట్‌తో అంజలి ముఖాన్ని కప్పిన శివసుత్తితో తల్లి తలపై కొట్టిన కూతురు కత్తితో పీక కోసిన శివ తమ్ముడు యశ్వంత్ కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్న పోలీసులు.

# పోతులూరి కుంట చెరువును అధికార పార్టీ నాయకుల నుండి కాపాడండి

## సుజాతనగర్ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



సుజాతనగర్ మండల అధ్యక్షుడు వెంకన్న యాదవ్ మాట్లాడుతూలి పోతులూరి కుంట చెరువు క్రింద వంద ఎకరాలు భూమి 25 మంది రైతులకు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారులిదీనిని ఆక్రమించి చుట్టూ పెన్షన్ వేసి కబ్జా చేశారు అధికార పార్టీకి చెందిన నాయకులు కొందరూ రైతులు ఇది తప్పు అని పలుమార్లు అడ్డుకున్నా అధికార కాంగ్రెస్ పార్టీ వారు పట్టించుకోకుండా తమ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు ఈ విషయం పై భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చిన్నాల వెంకన్న యాదవ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు బొడ్డు శేష కేశవ శివప్రసాద్, కొల్లి నరేంద్ర బాబు, రెడ్డబోయిన సాయికుమార్, సుజాతానగర్ తహసీల్దార్ ను కలిసి పరిస్థితిని క్షుణ్ణంగా వివరించి దీని పై చర్యలు తీసుకుని ఇరిగేషన్ వారికి అప్పగించ వలసిందిగా లేని ఎడల పోతులూరి కుంట చెరువు కనుమరుగు అయ్యే పరిస్థితి ఉంది అని అన్నాడు,చర్యలు తీసుకొని ఎడల జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని భారతీయ జనతా పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షులు చెన్నూరు వెంకన్న యాదవ్ పత్రిక ప్రకటన విడుదల చేశారు.

# కసిరెడ్డి రాజేశ్వరమ్మ కు నివాళులర్పించిన డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 24**



దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారంలో డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కసిరెడ్డి గురుపాల్ రెడ్డి గారి మాతృమూర్తి కసిరెడ్డి రాజేశ్వరమ్మ గారు స్వర్గస్తుల అయినందున వారి కుటుంబాన్ని పరామర్శించిన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించటం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద - ప్రాధాన్యత రంగాలల్లో రుణాల పంపిణీ మరింత పెంచాలి

## బ్యాంకర్లతో డీసీసీ డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించిన కలెక్టర్



**తొలి సమయం వరంగల్ జూన్ 24**

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బ్యాంకర్లను ఆదేశించారు.కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ మంగళవారం బ్యాంకర్లతో డీసీసీ, డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ స్వయం ఉపాధి పథకాల అమలు, రుణాల మంజూరు, గత త్రైమాసికంలో (మార్చి 2015 చివరి వరకు) సాధించిన ప్రగతిపై బ్యాంకులు, ప్రభుత్వ శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ ద్వారా 2025-26 సం. రానికి సంబంధించి వరంగల్ జిల్లా అన్నువల్ క్రెడిట్ ప్లాన్ కింద రూ.9274.25 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వం యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంపొందించేందుకు కృషిచేస్తున్నదని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల ఏర్పాటులో సంబంధిత శాఖలు అత్యంతప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు తగ్గకుండా చూడాలని, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో జిల్లా యంత్రాంగం ద్వారా స్ఫూర్తి కార్యక్రమం 5వ తరగతి నుండి డిగ్రీ చదివే విద్యార్థులకు ప్రతి వారం నిర్వహిస్తున్నామని, అందులో బ్యాంకర్లు భాగస్వాములై విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలన్నారు. పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ క్రింద ఎస్టీ ప్రాంతాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు అవగాహన, నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కోరారు .అనంతరం కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో పంట రుణాలకు గాను రూ. 1802.08 కోట్ల రూపాయలు రైతులకు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు రూ.1702 కోట్ల రూపాయలు అందించినట్లు వివరించారు. వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3785.18 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా రూ.3653 కోట్లు అందించినట్లు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 997.63 కోట్ల రూపాయలకు గాను రూ. 1486 కోట్లు, ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 4891.15 కోట్లకు గాను రూ. 5347 కోట్లు అందించినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 628 కోట్లకు గాను రూ. 868 కోట్లు ఇచ్చినట్టు పేర్కొన్నారు. 28354 పరిశ్రమ యూనిట్లకు 288 కోట్లు ముద్ర రుణాలు అందించినట్లు తెలిపారు.532 విద్యార్థులకు రూ .47 కోట్ల విద్యా రుణాలు అందించినట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాల పథకం (ఏఐ ఎఫ్) క్రింద 90 యూనిట్లకు గాను రూ. 126 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ ఎం ఈ, స్టాండ్ అప్ ఇండియా, నిర్దేశిత లక్ష్యాలను సాధించినట్లు కలెక్టర్ అన్నారు. సామాజిక భద్రత పథకంలో భాగంగా పి ఎం జీవన్ జ్యోతి పథకంలో నామినికి రూ 2 లక్షల యూబీ ఐ వరంగల్ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హవేలి రాజు, యూనియన్ బ్యాంకు ఆర్ హెచ్ కమలాకర్, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్, నాబార్డ్ ఏజీఎం చైతన్య రవి, బ్యాంకర్ రవి , వ్యవసాయ అధికారి అనురాధ , పశుసంవర్ధక శాఖ బాలకృష్ణ , జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## మాదకద్రవ్యాల నివారణా వారోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**తొలి సమయం భద్రాది కొత్తగూడెం జూన్ 24**




యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఈ రోజు ఎస్పీ గారు పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు,ఆర్థిక,సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరపున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత,విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు.విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు.మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచి ంచారు.ఈ డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు.యవత,విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని పిలుపునిచ్చారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులు వారికి సమాచారం అందించాలని అన్నారు.అనంతరం మిషన్ పరివర్తన్ మాదక ద్రవ్యాల సమాజ నిర్మూలనే లక్ష్యంగా తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించి డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సైనికుల వలె పాటుపడాలన్నారు.డ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదు చేసుకోవడానికి లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు అన్నారు.

**డ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదు చేసుకోవడానికి లింక్.**

%https://docs.google.com/forms/d/e/1FAIpQLSfPTiKYR2_TpXKGYY3tHodCgPCRl2O4vT30C63XIYyAAcGs8Q/viewform?pliR1

**డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా సెలబ్రిటీల మెసేజ్ లు చూచుటకు లింక్**

https://qr.me-qr.com/link-list/Q2AsYQqJ/show

ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, 1టౌన్ సీఐ కరుణాకర్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, జూలూరు పాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి,ఆర్ఐలు నరసింహారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత వరంగల్ కమిషనరేటే మనందరి లక్ష్యం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




**తొలి సమయం వరంగల్ జూన్ 24**

డ్రగ్స్ రహిత వరంగల్ పోలీస్ కమిషనరేట్‌గా గుర్తింపు సాధించడమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని డ్రగ్స్ వ్యతిరేకంగా,ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొం దించిన వాల్‌పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అవిష్కరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తుపదార్థాలను ఈ సమాజం నుండి తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కర పౌరుడు భాగస్వాములు కావడంతో పాటు పోలీసులుకు పూర్తి సహకారం అందించాలని. ఈ వారోత్సవారలను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి వినియోగం ద్వారా నష్టాలపై ప్రజలకు పోలీసుల వివరించడం జరుగుతోందని. ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ప్రవైయిట్ పాఠశాల్లో ఈ డ్రగ్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు, ర్యాలీలు, డ్రాయింగ్, వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయడం జరుగు తొందని. ఎవరైన మత్తు పదార్థాలు విర్రయించిన, వినియోగించిన తక్షణమే 8712584473 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఎసిపి డేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

